667) వరాళి

ప॥ హరి హరి నాబదుకు ఆశ్చర్యమాయ నాకు । శరణమంటి నిన్నిటికి సెలవుగా నీకును ॥

చ॥ వున్నతి జలధిగలవుప్పెల్లా దింటిగాని । యెన్నిక సుజ్ఞానమింతా నెఱగనతి ।
దిన్నగా భూమి వేరుగ దేహములెత్తితిగాని । పన్నిన నాభోగకాంక్ష బాయగలేనైతి ॥

చ॥ నాలిక బేలితి గాని నానాభాషలెల్లా । తాలిమి హరినామము దడవనైతి ।
నాలిసంసారము బ్రహ్మనాటనుండి జేసేగాని । మేలిమి మోక్షముతోవ యెఱుగనైతిని ॥

చ॥ వూరకె దినదినాలయుగాలు దొచ్చితిగాని । నేరిచి వివేకము నిలుపనైతి ।
మేరతో శ్రీవేంకటేశ మీరె దయజూడగాను । నారదప్ప కిట్టె మీదాసుడనైతిని ॥